# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన.                                                   తేదీ.**<u>20.05.2025.</u>**

**<u>ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు</u>.**

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ యోగా మాసోత్సవం ప్రారంభం నేపధ్యంలో ది.**<u>21.05.2025</u>** తేదీన భవానిపురం పోలీసు స్టేషన్ పరిదిలోని పున్నమిఘాట్ నందు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేయు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొంటున్న నేపథ్యంలో ఈ రోజు ది.**<u>20.05.2025</u>** న ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు, ఇతర శాఖల అధికారులతో కలిసి భవానిపురం పోలీసు స్టేషన్ పరిదిలోని పున్నమిఘాట్ మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేయు బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

అనంతరం భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు మరియు ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ

కార్యక్రమ ప్రారంబోత్సవంలో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు పాల్గొంటారు. ఈ నేపధ్యంలో పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫ్ఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి.లు శ్రీ కృష్ణమూర్తి నాయుడు గారు, శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, సబ్ కలెక్టర్ శ్రీ చైతన్య గారు, ఏ.డి.సి.పి. శ్రీ జి. రామ కృష్ణ గారు, శ్రీ ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్ గారు, పశ్చిమ ఎ.సి.పి. శ్రీ దుర్గారావు గారు, ఇతర ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *